

రుద్రంగి: సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ, సెస్ డైరెక్టర్, నాయకులు




కోనరావుపేట: చల్మెడ లక్ష్మి నరసింహారావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన తిరుపతిగౌడ్, నేతలు



వేములవాడ రూరల్ : నాంపెల్లిలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహారావు సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# ఊపందుకున్న బీఆర్‌ఎస్ ప్రచారం

- మ్యానిఫెస్టో వివరిస్తూ ఇంటింటా ప్రచారం
- ఓట్లు అభ్యర్థిస్తున్న నేతలు



వేములవాడ: బీఆర్‌ఎస్ వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మినరసింహారావు మద్దతు తెలుపుతున్న భీమారం మండలం మన్నెగూడెంకాపు సంఘం నాయకులు

వేములవాడ రూరల్, అక్టోబర్ 29 : వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి, అచ్చన్నపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి కేసీఆర్ గెలువడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వేములవాడ ఎమ్మెల్యేగా చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మోజర్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఇంటింటా ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి పెన్షన్, రైతుబంధు పథకాలు చేరాయన్నారు. రైతు ప్రభుత్వంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. అనంతరం కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఏశ తిరుపతి, సుమన్, బీఆర్‌ఎస్ నాయకులు నరేశ్, నాగరాజు, దేవరాజు, పర్శరాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**• చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించండి**

రుద్రంగి, అక్టోబర్ 29: గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వేములవాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహరావును భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాంలు ఓటర్లను కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నాయకులతో కలిసి జడ్పీటీసీ, సెస్ డైరెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం(నేడు) మండల కేంద్రంలో నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహారావు గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించి సంక్షేమ ఫథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగం మహేశ్, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేశ్, మాడిశెట్టి ఆనందం, బండారి నర్సయ్య, దయ్యాల నారాయణ, సింగారపు బాబులతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

• కోనరావుపేట, అక్టోబర్ 29: మండలంలోని కొలనూర్, ధర్మారం, మల్కపేట గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ప్రచారం ఊపందుకుంది. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రతి ఇంటింటా వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటును అభ్యర్థించారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ సంకినేని రామ్మోహన్‌రావు, అగ్రహారం ఆలయ మెంబర్ తాళ్లపల్లి సతీశ్‌గౌడ్, నేతలు పవన్ గౌడ్, ఆరె మహేందర్, ఉత్తేమ్ శ్రీనివాస్, గంగుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**• చల్మెడను అసెంబ్లీకి పంపుదాం**

చందుర్తి, అక్టోబర్ 29: వేములవాడ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి చెల్మెడలక్ష్మీనరసింహారావు ను అసెంబ్లీకి పంపుదామని బీఆర్‌ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు భూక్య గబ్బర్ సింగ్ ఓటర్లను కోరారు. ఆదివారం మండలంలోని దేవుని తండా గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంక్షేమం అభివృద్ధి రెండు కల్లుగా ప్రభుత్వం పెద్దపీట వేసిందని అని తెలిపారు. మారుమూల తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి అభివృద్ధికి నిధులు కేటాయించిన విషయం మరువవద్దని సూచించారు. ఇంటింటి ప్రచారంలో భారీ స్థాయిలో ప్రజలు హాజరై చెల్మెడకు దన్నుగా నిలిచారు. ఇక్కడ సర్పంచ్ శేరి లాల్, మాజీ సర్పంచ్ శత్రులాల్, వార్డు సభ్యుడు భూక్య రాజు నాయక్, నాయకులు భూక్య గోపాల్ ,పుల్ సింగ్, గన్యా నాయక్, రాజు నాయకులు ఉన్నారు.



చందుర్తి: దేవుని తండాలో ఓటు అభ్యర్థిస్తున్న యువజన విభాగం నేతలు

### చల్మెడ సమక్షంలో గూలాబీ గూటికి..

కోనరావుపేట, అక్టోబర్29: నిజామాబాద్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నేత తాళ్లపల్లి తిరుపతి గౌడ్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినరసింహారావు సమక్షంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చల్మెడ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ రషీద్, నేతలు దుర్గం మహేశ్, తాళ్లపల్లి శ్రీకాంత్‌గౌడ్ ఉన్నారు.

## మా మద్దతు చల్మెడకే..

- ఏకగ్రీవ తీర్మానం చేసిన మన్నెగూడెం మున్నూరుకాపు సంఘం సభ్యులు
- వేములవాడలో చల్మెడను కలిసిన నాయకులు

వేములవాడ, అక్టోబర్ 29: బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించేందుకు కులసంఘాలు పెద్ద ఎత్తున ముందుకువస్తూ మద్దతు తెలుపుతున్నాయి. ఆదివారం భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం నాయకులు తమ సంపూర్ణ మద్దతు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినరసింహారావుకే ఉంటుందని ఏకగ్రీవ తీర్మానం చేశారు. బీఆర్‌ఎస్ సీనియర్ నేత తన్నీరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణంలోని చల్మెడ నివాసంలో ఏర్పాటు చేసి న కార్యక్రమంలో తీర్మానం చేసి, మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు పురాణపు రమేశ్, ఉపాధ్యక్షుడు మామిడి వెంకటి, కోశాధికారి పురాణపు నరేశ్, మైదాసు రాజేశం, మామిడి తిరుమల్, వెంకట్, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రామన్నపల్లెలో చిరుత సంచారం?

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 29: తంగళ్లపల్లి మండలం రామన్నపల్లెలో చిరుత సంచారంతో గ్రామస్తులు భయాందోళనలకు గురౌతున్నారు. గ్రామానికి చెందిన జూపల్లి శ్రీనివాస్‌కు చెందిన లేగ దూడపై శనివారం రాత్రి చిరుత దాడి చేయగా మృతిచెందింది. గ్రామస్తులు చిరుత అడుగులను గుర్తించి ఆందోళన చెందుతు న్నారు. సంబంధిత శాఖ అధికారులు చిరుత బారి నుంచి రక్షించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## వెలమ సంక్షేమ మండలి చీర్లవంచ అధ్యక్షుడుగా కొండల్‌రావు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 29ః తంగళ్ళపల్లి మండలం చీర్లవంచలో వెలమ సంక్షేమ మండలి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. వంద మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరుసగా రెండోసారి అధ్యక్షుడిగా బియ్యాల కొండల్‌రావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా నాయిని పురుషోత్తమ్ రావు, ప్రధాన కార్యదర్శిగా పైడిపెల్లి శ్రీనివాసరావు, కోశాధికారిగా నాయిని మనోహర్‌రావు, సంయుక్త కార్యదర్శిగా కడపత్రి బాపూరావు, కార్యవర్గ సభ్యు లుగా నాయిని రవీందర్‌రావు, నాయిని మోహన్‌రావు, నాయిని వెంకట్‌రావు, కడపత్రి నర్సింగరావు, కడపత్రి ఉజ్వల, బొమ్మెన సునితలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు అభినందించారు. అలాగే చీర్లవంచ వెలమ సంక్షేమ మండలి అధ్యక్షుడు కొండల్‌రావు బియ్యాల విమల–నర్సింగరావుల జ్ఞాపకార్థం రూ.5 లక్షల విలువైన 3 గుంటల స్థలాన్ని సంఘం భవన నిర్మాణానికి అందించారు.మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.

## తెరుచుకున్న రాజన్న ఆలయం



ధ్వజ స్తంభం వద్ద శుద్ధి చేస్తున్న ఆలయ సిబ్బంది

వేములవాడ టౌన్, అక్టోబర్ 29: రాహుగస్త చంద్రగ్రహణం సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయాన్ని శనివారం సాయంత్రం మూసివేయగా, ఆదివారం ఉదయం 4 గంటలకు అర్చకులు సంప్రోక్షణ పూజ లు చేసి అధికారుల సమక్షంలో తెరిచారు. ఆలయంలో ఉదయం ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు సంప్రోక్షణ పూజలు,శుద్ధి చేసిన అనంతరం ప్రాతఃకాల పూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనానికి అనుమతిం చారు. రాజన్న ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలైన శ్రీ భీమేశ్వరాలయం,బద్దిపోచమ్మ, సంగరేశ్వరాలయం,మహాలక్ష్మి లయం,నాంపెల్లి నర్సింహస్వామి వారి ఆలయాల్లో కూడా సంప్రోక్షణ పూజలు నిర్వహించి ఆలయాలను తెరిచినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.



ఆలయ ప్రధాన ద్వారం ముందు సంప్రోక్షణ పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

## ఘనంగా వేంకటేశ్వర స్వామి గరుడసేవ



గరుడ సేవపై దర్శనమిస్తున్న వేంకటేశ్వర స్వామి

గంభీరావుపేట, అక్టోబర్ 29: మండలంలోని లింగన్నపేట వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారి గరుడ సేవ నిర్వహించారు. గరుడ సేవపై స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు మంగళహారలతులతో స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. చిన్నారుల కోలాటం, వివిధ వేశాషధారణలతో స్వామి వారి గరుడ సేవకు పుర వీధుల గుండా ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దొంతినేని పాపారావు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## నేడు పౌర హక్కుల దినోత్సవం

చందుర్తి,అక్టోబర్ 29: మండలంలోని దేవుని తండా గ్రామపంచాయతీలో సోమవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సీహెచ్.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని తహసీల్దార్ కోరారు.